18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 19 అక్టోబర్ 2024
పేజీలు : 8

## మర్పల్లి మార్కెట్ అభివృద్దే లక్ష్యంగా పని చేయాలి



### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



మర్పల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18)ః మర్పల్లి మార్కెట్ కమిటి నూతన పాలకవర్గం మార్కెట్ అభివృద్దే లక్ష్యంగా పని చేయాలని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా, మర్పల్లి మండలం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డిలతో కలిసి ఆయన ముఖ్య అతిథుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా రైతు రుణ మాఫీ, ఆరు గ్యారంటీ ల స్కీంలను ప్రతి ఒక్కరికి అందించడం ప్రభుత్వ లక్ష్య మన్నారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చేయగలుగుతున్నమ్మన్నారు. మార్కెట్ కమిటీకి ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని, ప్రభుత్వానికి, మార్కెట్ కు, రైతులకు మంచి పేరు వచ్చేలాగా మార్కెట్ కమిటీ కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రైతుల సంక్షేమం కోసం, రైతాంగానికి చేయాల్సిన అన్ని పనులను తమ ప్రభుత్వం అందజేస్తుందని, రైతుల రుణమాఫీలో వేల కోట్ల రూపాయలు రుణమాఫీ జమ చేయడం జరిగిందని, ఇంకా రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ నిధులను వారి అకౌంట్లో జమ చేస్తామని తెలిపారు. అదే విధంగా 2 లక్షలు కన్నా పైన రుణాలు తీసుకున్న వారికి కూడా ప్రణాళిక ప్రకారం ఎవరెవరికి ఎప్పుడు రుణమాఫీ నిధులు జమ చేయాలో ముందే తెలియజేస్తామని మంత్రి తెలిపారు .పంటల భీమా, రైతు భరోసా సైతం తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. రైతు సంక్షేమం, ఇందిరమ్మ ఆరు గ్యారెంటీ లతోపాటు, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ తోటలకు మంచి డిమాండ్ ఉందని, జిల్లాలో ఈ సంవత్సరం ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేయాలని, అయిల్ పాం పంట వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని, అంతర పంటలు సాగు చేసుకుని లాభం పొందవచ్చని, ప్రభుత్వం ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ సైతం ఇస్తుందని తెలిపారు. బ్యాంకు తప్పులను సరిచేసి 4 లక్షల మందికి ఈ నెలాకరు వరకు రైతు రుణమాఫీ చేస్తామన్నారు. రైతులను అభివృద్ధిలోకి తీసుకురావడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... దేశానికి వెన్నెముక లాంటి రైతులకు సేవ చేసే అవకాశం నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీలకు వచ్చిందని, నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ బాధ్యతగా పనిచేసి రైతులకు సేవ చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల, తాండూరు, పరిగి నియోజకవర్గ శాసనసభ్యులు కాలే యాదయ్య, బి మనోహర్ రెడ్డి, టి.రాంమోహన్ రెడ్డి, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా ఎస్పి నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు. మర్పల్లి ఎఎంసి చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన వై. మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ జి మల్లేశ్ యాదవ్, మరియు పాలకవర్గ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్ నియోజకవర్గంలో

## ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు



### ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 4, 5, 6, 7, 16, 17, 18 వార్డులలో రూ. 8.10 కోట్లతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు వివరించారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, పార్కులు ఇతర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని వివరించారు. అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని తెలిపారు. ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కో ఆపరేటివ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కౌన్సిలర్లు దుర్గేష్ యాదవ్, శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, జీ.అరుణ జ్యోతి, కే.లక్ష్మి ప్రవళిక కిరణ్, గున్నాల అమరేందర్‌రెడ్డి, జి.వెంకటేష్ యాదవ్, కోటిగారి ఉషారాణి, కుతాటి నరేష్, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణ మోహన్‌రెడ్డి, డీఈ నరేష్ కుమార్, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించడమే ఫుడ్ కమిషన్ లక్ష్యం

- ఆహారాన్ని కల్తీచేసి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే వారిపై కఠినచర్యలు తప్పవు
- ఆహారభద్రతా చట్టం అమలులో ఎలాంటి అలసత్వానికి తావులేకుండ కమిషన్ చర్యలు
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ఫుడ్ కమిూషన్ చర్యలు తీసుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిూషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆహార పదార్థాలను కల్తీ చేసి ప్రజల ఆరోగ్యానికి హాని తలపెట్టేవారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం శ్రీనివాస్‌రెడ్డి పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత చట్టం -2013 ప్రకారం ప్రజలందరికి నాణ్యమైన భోజనం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆహార భద్రత చట్టం అమలులో ఎక్కడా అలసత్వానికి తావు లేకుండ అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో



# నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు హర్షణీయం

**– ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఆర్ అండ్ బి, పంచాయతిరాజ్ శాఖల ద్వారా రహదారుల నిర్మాణానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 204 కోట్ల రూపాయల నిధులు మంజూరుచేయడం హర్షణీయమని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డ నారాయణరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవచూపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు రహదారుల నిర్మాణానికి నిధుల మంజూరుపట్ల హర్షం వ్యక్తం చేస్తూ యాట నర్సింహ్మముదిరాజ్ శుక్రవారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని రహదారులను నాలుగు లెన్లు, రెండు లైన్ల రహదారులుగా విస్తరించేందుకు ప్రభుత్వం ద్వారా 204 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఆర్ అండ్ బి రోడ్లకు గాను రూ. 189 కోట్లు మంజూరు అయ్యాయని, మాదారం వయా కడ్తాల్ రోడ్డు నాలుగు లైన్ల రహదారి విస్తరణ కోసం రూ.30 కోట్లు మంజూరయ్యాయి యాట వివరించారు.అదేవిధంగా వెల్దండ వయా సిరుసనగండ్ల రోడ్డుకు 40 కోట్ల రూపాయలు, జూపల్లి వయా వంగూరు గేట్ వరకు రూ.9 కోట్లు , ఆమనగల్లు మండలం కోనాపూర్ గేట్ వయా మాడుగుల రోడ్డుకు 45 కోట్ల రూపాయలు, అదేవిధంగా దేవరకొండ వయా మాడ్గుల రోడ్డుకు 30 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. మాదారం వయా కడ్తాల రోడ్డుకు రూ .35 కోట్లు మంజూరయ్యాయని యాట నర్సింహ్మముదిరాజ్ పేర్కొన్నారు. అదేవిధంగా పంచాయతీరాజ్ రోడ్లకు రూ. 15 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వెల్దండ రాచూర్‌తాండ వయా తిమ్మనోనిపల్లికి రూ .2.25 కోట్లు మార్చాలా కల్వకుర్తి నుండి యగంపల్లి, వంతెన నిర్మాణానికి రూ. 5, కోట్లు మంజూరయ్యాయి అన్నారు. అదేవిధంగా మాడుగుల మండలంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి సిసి రోడ్లు, భూగర్భ మురుగుకాల్వల నిర్మాణానికి రూ. 9, కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గానికి నిధులు కేటాయింపుకు కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సహకరించిన రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్కలకు యాట నర్సింహ్మముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఐదవ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా : కౌన్సిలర్ జీ.శివారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 5 వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఐదవ వార్డు కౌన్సిలర్ జీ.శివారెడ్డి అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ 4 వ వార్డు, 5 వ వార్డులలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జీ.శివారెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చొరవతో పని చేస్తున్నామని వివరించారు. అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు వార్డు పరిధిలోని బస్తీలలో పర్యటిస్తూ వాటి పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కమిషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు దుర్గేష్ యాదవ్, అమరేందర్‌రెడ్డి, వెంకటేష్ యాదవ్, డీఈ నరేష్, పార్టీ నాయకులు అశోక్ యాదవ్, దుడ్డు కిరణ్, చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్.యాదగిరి. ఆర్.విశ్వనాథ్, గణేష్‌రెడ్డి, రాము యాదవ్, బాబు, మేస్త్రీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పహాడీ షరీఫ్‌లో విస్తృతంగా వాహనాల తనిఖీలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18)పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రంమహేశ్వరం ఏసీపీ పురుషోత్తం రెడ్డి, పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి ఆధ్వర్యంలో బడంగ్పేట్ కార్పొరేషన్,రంగనాయకుల కాలనీలో ఎస్సైలతో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించి, సరైన పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వాహనాదారులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. తనిఖీల్లో పహాడీ షరీఫ్ ఎస్సైలు వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, పహాడీ షరీఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతంపేటలో పిడుగుపాటుకు 23 గొర్రెల మృతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18):మాడ్గుల మండలం అంతంపేట గ్రామశివారులో శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పాడుగుపాటు సంభవించి 23 గొర్రెలు మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు అంతంపేట గ్రామశివారులో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి పిడుగుపాటు సంభవించి ముచ్చర్ల చిన్నబక్కయ్యకు చెందిన 23 గొర్రెలు మృత్యువాతపడ్డట్లు వివరించారు.

## నందిగామలో వైభవంగా ఎల్లమ్మ దేవత బోనాల ఉత్సవం

**★అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తాజా మాజీ సర్పంచ్, మాజీ ఏఎమ్‌సి చైర్మన్, నాయకులు, భక్తులు**





నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): నందిగామ మండల కేంద్రంలో శుక్రవారం ఎల్లమ్మదేవత బోనాల ఉత్సవాన్ని ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. బోనాల నేపథ్యంలో నిర్వాహకులు అమ్మవారి ఆలయాన్ని రంగు రంగుల విద్యుద్దీపాలు, పచ్చటి తోరణాలతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. ఈసందర్భంగా అమ్మవారిని నందిగామ తాజా మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి, షాద్‌నగర్ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలతో బ్యాండు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, మహిళల పూనకాల మధ్య అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా తరలివెళ్ళి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ మాజీ ఉపసర్పంచ్ జిల్లెల్ల జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ చంద్రపాల్ రెడ్డి, నాయకులు నేరెళ్ల బాల్‌రెడ్డి, పాలమాకుల పెంటయ్య, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించడమే ఫుడ్ కమిషన్ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి...** ఆహారాన్ని కల్తీ చేసి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తే ఎంతటి వారైన కమిషన్ ఉపేక్షించబోదని శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కేజీబీవీలు, ప్రభుత్వ పాఠశాలల్లో మెను ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని ఆయన సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఆహార పదార్థాలు గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు, చిన్నారులకు సక్రమంగా అందించాలన్నారు. నిరుపేదలకు ఆహార భద్రత కార్డుల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన మొత్తంలో రేషన్ సరుకులు ఇవ్వాలని ఫుడ్‌కమీషన్ చైర్మన్ గోలి సూచించారు. హోటళ్లు, రెస్టారెంట్ల యాజమాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేని యెడల చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ఎక్కడైనా ఆహార పదార్థాలు కల్తీ జరిగినట్లు తెలిస్తే వెంటనే కమిషన్ దృష్టికి తీసుకువస్తే కల్తీకి పాల్పడేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం తీసుకోస్తాం

**★ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ ముదిరాజ్**



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18) : తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ పార్టీకి పూర్వవైభవం తీసుకోస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని తెలంగాణ గడ్డపైనే స్థాపించారని గుర్తుచేశారు. తెలంగాణలో టీడీపీ పార్టీకి దూరం అయ్యింది నాయకలేనని, కార్యకర్తలు కాదని తెలిపారు. కార్యకర్తల గుండెల్లో టీడీపీకి ఇప్పటికి ఎనలేని అభిమానం ఉందన్నారు. యువతకు, మహిళలకు టీడీపీ పెద్ద పీట వేసిందని గుర్తు చేశారు. దేశంలో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది టీడీపీయే అని తెలిపారు. హైదరాబాద్‌ను ఐటీ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దిన ఘనత కూడా టీడీపీ సొంతమన్నారు. తెలుగుజాతి చరిత్ర ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, మంత్రులు అయినా వాళ్లంతా టీడీపీ నుండి వెళ్లిన వారేనని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా టీడీపీకి కార్యకర్తలు ఉన్నారన్నారు. గ్రామాల్లో ఉన్న కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేస్తే రాష్ట్రంలో టీడీపీకి తప్పకుండా పూర్వవైభవం వస్తుందన్నారు.

## మాడ్గులలో ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టో బర్ 18): మాడ్గుల మండల కేంద్రంలో అంతర్గత మురుగుకాల్వల నిర్మాణానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 7కోట్ల 50లక్షల రూపాయల నిధులు మంజూరుచేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శరత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్ర అభివృద్ధికి నిధులు మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రికి, కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లె జంగయ్య గౌడ్, గౌని అరవింద్, అన్నెపాక విజయ్, అన్నెపాక కిరణ్, పులికంటి మెసయ్య, బావండ్లపల్లి నర్సింహ్మ, జడల అంజయ్య, కోనాపురం రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరకాస్తుల ఆహ్వానం

**– ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ శర్వాణి**

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024–25 విద్యాసంవత్సరానికి గాను ఇంగ్లీష్ బోధించుటకు అతిథి అధ్యాపకుల పోస్టుకు దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ శర్వాణి తెలిపారు. అభ్యర్థులు కనీసం 55శాతం మార్కులతో పి.జి డిగ్రీ విద్యార్హత కలిగివుండాలని, అదేవిధంగా పిహెచ్‌డి, ఎన్ఇటి, ఎస్ఇటి ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని ఆమె తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 19 శనివారం సాయంత్రం 4 గంటల లోపు ఆమనగల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు దరకాస్తులు అందజేయాలని ఆమె కోరారు. ఈమేరకు శుక్రవారం ప్రిన్సిపల్ డాక్టర్ శర్వాణి ఒక ప్రకటనలో అతిథి అధ్యాపకుల పోస్టుకు దరకాస్తుల వివరాలు వెల్లడించారు.

సూర్య
www.suryaa.com
శనివారం
19 అక్టోబర్ 2024

# అడుగడుగునా గోతులతో.. ఆమనగల్లు – చారగొండ డబుల్‌రోడ్డు

- చంద్రాయన్‌పల్లి – జంగారెడ్డిపల్లి మధ్య 10 కిలోమీటర్లు గోతులమయంగా మారిన బిటిరోడ్డు
- విస్థరణకు నోచుకోని రహదారిలో నిత్యం రాకపోకలకు ఇబ్బందుల్లో వాహనదారులు, ప్రయాణీకులు
- గత ప్రభుత్వ హాయంలో శిలాఫలాకానికే పరిమితమైన బిటి పరిష్టత పనులు
- ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రత్యేకచొరవచూపి బిటిరోడ్డు పునఃనిర్మాణానికి చర్యలు చేపట్టాలంటున్న స్థానికులు



అడుగడుగునా గోతులతో ప్రమాదకరంగా చారగొండ– ఆమనగల్లు డబుల్‌రోడ్డు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): హైద్రాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారి నుండి జడ్చర్ల – కోదాడ జాతీయ రహదారికి అనుసంధానంగా గతకొన్నేండ్ల కిందట నిర్మించిన ఆమనగల్లు – చారగొండ డబుల్‌రోడ్డు సుమారు 10కిలోమీటర్ల మేర గోతులమయంగా మారింది. పాలకుల ఉదాసీనత, అధికారుల పట్టింపులేనితనం మూలంగా ఈ రహదారిపై ఉన్న మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి నుండి ఆమనగల్లు మండలం జంగారెడ్డిపల్లి వరకు అడుగడుగునా గోతులేర్పడి నిత్యం ఆమనగల్లు మీదుగా సమీప మండలాల్లోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. కాగా ఇదే రహదారిలో చంద్రాయన్‌పల్లి తూర్పువైపు నుండి కలకొండ, అజిలాపూర్‌గేట్, ఇర్విన్ మీదుగా మాడ్గుల మండలం రాందుగ్యాల గేట్ వరకు గతకొన్నేండ్ల కిందట ఆర్ అండ్ బి అధికారులు బిటి నిర్మాణం చేపట్టి డబుల్‌రోడ్డుగా విస్థరించారు. దీంతో చంద్రాయన్‌పల్లి నుండి పడమర వైపున ఈ రోడ్డులో ఆమనగల్లు మండలం జంగారెడ్డిపల్లి వరకు పూర్తిగా గోతులమయంగా మారిన బిటిరోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి పరిష్టపర్చేందుకు గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో 2023 ఆగస్టు 29న అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ 2కోట్ల 12లక్షల రూపాయల వ్యయంతో చేపట్టేలా అధికారులు, అప్పటి ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి శిలాఫలకంతో శంఖుస్థాపన చేశారు. కాగా అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోకపోగా యేడాది గడిచినప్పటికి నేటికి ఈ రోడ్డు దుస్థితిలో ఎలాంటి మార్పు లేదు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాల్లో నూతనంగా బిటిరోడ్లు, సిసిరోడ్లు, అండర్‌డ్రైనేజీల నిర్మాణాలను చేపట్టేందుకు నిధులు కేటాయించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తుండగా చంద్రాయన్‌పల్లి– జంగారెడ్డిపల్లి గ్రామాల మధ్య బిటి దెబ్బతిని గోతులమయంగా మారిన చారగొండ– ఆమనగల్లు డబుల్‌రోడ్డు మరమ్మత్తులకు ఎలాంటి నిధులు కేటాయించకపోవడం పట్ల స్థానికులు పెదవివిరుస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపి అడుగడుగునా గోతులతో ప్రజలు, వాహనదారులకు ప్రాణసంకటంగా మారిన డబుల్‌రోడ్డును పరిశీలించి మరమ్మత్తుకు సత్వర చర్యలు చేపట్టాలని ఆయా మండలాల ప్రజలు కోరుతున్నారు.

### గోతులేర్పడ్డ రహదారుల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

**గాదెమోని దళపతిగౌడ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు, ఇర్విన్**



చారగొండ– ఆమనగల్లు డబుల్‌రోడ్డులో ముఖ్యంగా చంద్రాయన్‌పల్లి నుండి మాలెపల్లి మీదుగా జంగారెడ్డిపల్లి వరకు బిటి దెబ్బతిని పూర్తిగా గోతులమయంగా మారింది. ఈ రహదారిలో రాకపోకలకు ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందుల మధ్య రాకపోకలు సాగిస్తున్నారు. అంతేగాకుండ రోడ్డు విస్థరణ చేపట్టకపోవడంతో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్ల మూలంగా రాత్రిపూట తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అంతేగాకుండ ఇర్విన్ నుండి చింతపల్లి మండలం కుర్మేడ్ గేట్ వరకు బిటిరోడ్డు సైతం పూర్తిగా గోతులు ఏర్పడి నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రెండు రహదారుల మరమ్మత్తులకు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించేలా మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ద్వారా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి విన్నపిస్తాం.

### ప్రజా ఇబ్బందులను గుర్తించి దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలి

**గొర్రె రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్, కలకొండ**



మాడ్గుల మండలంలోని చంద్రాయన్‌పల్లి నుండి ఆమనగల్లు మండలం మాలెపల్లి , సాకిబండతాండ గేట్, ఎర్రబీక్య, నుచ్చుగుట్టతాండల మీదుగా జంగారెడ్డిపల్లి వరకు బిటిరోడ్డు పూర్తిగా గోతులమయంగా మారింది. ఈ రోడ్డుకు మర్మత్తులు చేపట్టాలని స్థానికులు పలుమార్లు విన్నపించడంతో గత ప్రభుత్వం ఎన్నికలకోడ్‌కు ముందు నామమాత్రంగా శిలాఫలకాన్ని ఏర్పాటుచేసి చేతులు దులుపుకున్నది. మాడ్గుల మండల కేంద్రంతో పాటు కోనాపూర్ గేట్– మాడ్గుల రోడ్డు విస్థరణకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం సంతోషకరమే అయినప్పటికి నిత్యం వందలాది మంది వాహనదారులు రాకపోకలు సాగించే చారగొండ– ఆమనగల్లు డబుల్‌రోడ్డు మరమ్మత్తుకు ఎలాంటి నిధులు కేటాయించకపోవడం బాదకరం. ఈ విషయమై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని స్థానికులతో కలిసి సమస్య తీవ్రతను విన్నపిస్తాం.



### ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపాం


**రవితేజ, ఆర్ అండ్ బి ఏఇ, మాడ్గుల**

ఆమనగల్లు మండలం జంగారెడ్డిపల్లి 2/8 కిలోమీటర్ నుండి మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి 12/0 కిలోమీటర్ వరకు దెబ్బతిన్న బిటిరోడ్డును పరిష్టపర్చేందుకు ఆర్ అండ్ బి శాఖచే ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపడం జరిగింది. ప్రభుత్వం నిధులు మంజూరుచేసిన వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టడం జరుగుతుంది.

## అయ్యప్పస్వాములకు ఉచితంగా అన్నదానం..



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టొబర్ 18)ః మణికొండ మున్సి పల్‌లోని అల్కాపురి టౌన్‌షిప్ కుందన్‌నగర్ రోడ్ నెంబర్ 13లో ఐడిఎల్ ఇన్నాస్టా వద్ద ఐడిఎల్ బిల్డర్ సురేష్, సన్నిదానం గురు స్వామి తిరుపతి రావు ఆద్వ ర్యంలో అన్నదానం నిర్వహి స్తున్నామని శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు ఈ నెల అక్టోబర్ 14 నుండి నవంబర్ 25వరకు 12గంటల నుండి 3 గంటల వరకు, సాయంత్రం 8 గంటల నుండి 10 గంటల వరకు నిత్యాన్నదానం ఉంటుందని తెలిపారు. అలాగే కేశవ్ గురుస్వామి చే పడిపూజ నవంబర్ 13న భజన జంగిరెడ్డి ఆద్వర్యంలో మహపడిపూజ కార్యక్రమం ఉంటుందని ప్రతి ఒక్కరు పాల్గొని అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కావాలని కొరారు.



## మూసి పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం బిఆర్‌ఎస్ నాయకులకు తగదు : డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): మూసి పునరుజ్జీ వనానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుంటే బిఆర్‌ఎస్ నాయకులు ఓర్వలేక కుట్ర రాజకీయాలు సాగిస్తున్నారని డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి , ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మముదిరాజ్‌లు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజారంజక పాలన చూసి జీర్ణించుకోలేకనే బిఆర్‌ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవపట్టించాలని విశ్వప్రయత్నాలు సాగిస్తున్నా వారి మాటలు విశ్వసించేస్థితిలో ప్రజలు లేరని శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ్మముదిరాజ్‌లు పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మూసి ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు కలిసి రావాల్సిన విపక్షాలు కాంగ్రెస్‌కు ఎక్కడ పేరొస్తుందనే భయంతో విమర్శలు సాగిస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. మూసి ప్రక్షాళన వలన నష్టపోయే ఏ ఒక్క బాధిత కుటుంబానికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం తగిన పరిహారం అందిస్తుందని చెప్పారు .కాంగ్రెస్ ప్రజలకు మేలు చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక దుష్ప్రచారానికి ఒడిగట్టాయని మండిపడ్డారు. పదేళ్ళ అధికారంలో బిఆర్‌ఎస్ నేతలు రాష్ట్రాన్ని దోచుకొని దాచుకున్నారని శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ్మముదిరాజ్‌లు ఆరోపించారు.



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రజాభిమానం ముందు బిఆర్‌ఎస్ కుట్రలు ఫలించవని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 18): షాద్‌నగర్ మున్సిపాలిటీ శాఖలో పనిచేస్తున్న కార్మికులకు శుక్రవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు మున్సిపల్ శాఖ కమిషనర్ చీమ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మున్సిపల్ కార్మికులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలకు సేవలు అందించగలుగుతారని, ఇందులో భాగంగానే కార్మికులకు కంటి పరీక్షలతో పాటు క్షయ వంటి వ్యాధుల పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు అందించినట్లు చైర్మన్ తెలిపారు.

# ఏటీసీలలో విద్యార్థుల చేర్పించేందుకు అన్నిరకాల చర్యలు



★ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18): అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్స్ (ఎ.టి.సి) లలో విద్యార్థుల అడ్మిషన్ కు సంభందించి జిల్లాల వారీగా విస్తృత ప్రచారం నిర్వహించాలని లేబర్,ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్ అండ్ ఫాక్టరీస్ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్స్ పై ఎల్.ఈ.టి అండ్ ఎఫ్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ శుక్రవారం జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ నిర్వహించే కోర్సులపై ఎస్.ఎస్.సి పాసైన విద్యార్థుల అవగాహన కల్పనకు ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడ్చల్ - మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాధిక, డిఐఈఓ కిషన్, డిఈఓ విజయ కుమారి, ఐ.టి.ఐ ల జిల్లా కన్వీనర్ శంకరయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లాలోని అల్వాల్, మేడ్చల్ లలో ఏర్పాటు చేయనున్న ఏ.టి.సీ లలో విద్యార్థుల చేర్పించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వివరించారు.

## గ్రామాల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

★ పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూడురు మేజర్ న్యూస్ (అక్టోబర్ 18): పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కండ్లపల్లి గ్రామంలో 64 లక్షల ఎం.ఆర్.ఆర్ నిధులతో 1.4 కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేసి నియోజకవర్గంలోని అత్యంత సుందరీ కరణగా తీర్చిదిద్దుతానని తెలిపారు. అనంతరం నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించారు. రోడ్లు బ్రిడ్జిలు బాగున్నప్పుడే ఎలాంటి ప్రమాదాలు జరగవని అన్నారు గత కొన్నినేళ్లుగా పెండింగ్లో ఉన్న పనులను ప్రారంభించడంతో వాహనదారులు ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, డిసీసీ ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, రఘునాథ్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాసరెడ్డి, కండ్లపల్లి శ్రీనివాస్, అజీమ్ పటేల్, మాజీ సర్పంచ్ సిహెచ్ పెంటమ్మ, సొసైటీ డైరెక్టర్ జైపాల్ అనంతరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు అబ్బాస్ ఖాన్, షకీల్, అబ్రహం, భాస్కర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు సన్మానం



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 18): ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ-2024 ఫలితాల్లో ఉపాధ్యాయులుగా ఎంపికైన ఇద్దరు నూతన ఉపాధ్యాయులను మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ సన్మానించారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ ప్రాథమిక పాఠశాలలో విధుల్లో చేరిన ఉపాధ్యాయులు శివ, రమేశ్‌లను శుక్రవారం ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనతో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, శివ, శ్రీను, బోజ్జనాయక్, తండావాసులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం...



మేడిపల్లి మేజర్ న్యూస్ అక్టోబర్ 18ఇంటినుంచి బయటకు వెళ్లిన వ్యక్తిఅదృశ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ కార్పోరేష్ టెలిఫోన్ కాలనీలో నివాసముంటున్న చంద్రశేఖర్(39)స్థానికంగా బేకరీ షాపు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 15వ తేదీన ఇంట్లో ఎవరికీ చెప్పక పెట్టకుండా బయటకు వెల్లి తిరిగి రాలేదు దీంతో కుటుంభ సభ్యులు ఆచూకి కోసం తెలిసిన వారి పరిసర ప్రాంతాల్లో వెతికిన పలితం లేక పోవడంతో శుక్రవారం మేడిపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని మేడిపల్లి సి ఐ గోవింద్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ భూమి కబ్జా.. స్పందించని రెవెన్యూ అధికారులు..

★ సిద్దులూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో శిల్పా అరన్యా వెంచర్‌కు ధర్జాగా ప్రభుత్వ భూమిలో నుండి రోడ్డు నిర్మాణం

★ అటువైపు కన్నెత్తిచూడని వికారాబాద్ రెవెన్యూ అధికారులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): పేద వారు తన సొంత స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టాలంటే పునాధి తీసే క్రమంలోనే అధికారులు అనుమతి ఉందా? అని ఆరా తీస్తారు. కాని ఆర్థికంగా రాజకీయంగా పలుకు బడి ఉన్న వారు ప్రభుత్వ భూములు సైతం కబ్జా చేసినప్పటికి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరని రెవెన్యూ అధికారులపై పలు గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. దీనికి ఉదహారణ సిద్దులూరు పాయగా రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమిలో నుండి ధర్జాగా రోడ్డు వేసిన ఘటన. వివరాలలోకి వెళితే.. తాజాగా వికారాబాద్ మండలం సిద్దులూరు పాయగా రెవెన్యూ పరిధిలో అక్రమంగా 'శిల్పా అరన్యా' పేరుతో ఒక వెంచర్ కొనసాగుతుంది. ఈ వెంచర్‌కు సరైన అనుమతులు లేనప్పటికి ఏకంగా ప్రభుత్వ భూమిలో నుండే రోడ్డును నిర్మించారు. ఈ రోడ్డు సుమారు అర కిలోమీటరు మేరా ప్రభుత్వ భూమిలో నుండే వేయడం గమనార్హం.

రోడ్డు వేసి నెలలు గడుస్తున్నా వికారాబాద్ రెవెన్యూ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై వారిపై పలు అనుమానాలకు ధారి తీస్తుంది. సంవత్సరం క్రితం ఇలాగే అక్రమంగా వేసిన రోడ్డును కలెక్టర్ ఆదేశాల మేరకు అప్పటి డిపిఓ, ఎంపిడిఓ, తహసిల్దార్‌లు పోలీస్ ప్రొటెక్షన్‌తో రోడ్డును తొలగించారు. అయినా కూడా వెంచర్ నిర్వహకుల తీరు మారలేదు. అప్పుడు తొలగించిన రోడ్డుపై మరల నిర్మించారు. ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికి వారు మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు గురైతే రెవెన్యూ అధికారులు మౌనం వహించడంలో అంతర్యమేమిటని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా వికారాబాద్ ఎంఆర్ఓ లక్ష్మినారాయణ స్పందించి ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన రోడ్డును తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు..




# ఓ హిందూ మేలుకో....నీ ధర్మం తెలుసుకో



- హిందూ దేవుళ్ళ విగ్రహాలపై దాడులు చేస్తే ప్రభుత్వం పట్టించుకోదా
- రాజకీయాలు పక్కన పెట్టి హిందువుల పక్షాన పోరాడండి
- మహా శాంతి హారతిలో అందెల శ్రీరాములు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):ప్రతి హిందువు మేలుకొని తన ధర్మాన్ని కాపాడుకొని మన దేవుళ్లను రక్షించుకోవాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ హిందువులకు సూచించారు.మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలోని శుక్రవారం సాయంత్రం పోచమ్మ తల్లి ఆలయంలో మహా శాంతి హారతి కార్యక్రమంలో అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని, అమ్మవారికి మహా శాంతి హారతిని ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.గత కొన్ని నెలలుగా హిందువుల అమ్మవారి ఆలయాల పై కక్షగట్టి మరి వరుసగా దాడులు చేస్తున్నారని మొదటగా రక్షాపురంలో, మైలార్‌దేవ్‌పల్లి లో, ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో, మొన్న సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలోకి చొరబడి విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో యావత్ హిందూ సమాజాన్ని కల్చివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందు దేవుళ్ళ విగ్రహాలపై దాడి జరుగుతే ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాజకీయాలు పక్కనపెట్టి ప్రతి హిందువు తన ధర్మాన్ని కాపాడుకొని హిందూ దేవుళ్లను రక్షించుకోవాలని కోరారు.హిందూ దేవుళ్ళు, హిందువులను చులకనగా చూస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.రాబోయే రోజులలో హిందూ దేవుళ్ళ పై ఇలాంటి ఘటనలు జరుగుతే చూస్తూ ఊరుకోమన్నారు.హిందువుల ఐక్యత చాటి చెప్పడానికి అమ్మవారి శాంతి కొరకు మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా అమ్మవారి ఆలయాలలో మహా శాంతి హారతి నిర్వహించామన్నారు. అమ్మవారి ఆలయాలలో మహా శాంతి హారతి నిర్వహించినందుకు హిందువుల ఐక్యతను చాటి చెప్పినందుకు శ్రీరాములు హిందూ బంధువులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా హిందువులకు ఏదైనా జరిగినప్పుడు అన్ని రాజకీయాలు పక్కన పెట్టి హిందువుల పక్షాన నిలబడి పోరాడాలని అలా పోరాడిన వాడే నిజమైన హిందువు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్, బిజెపి ఉపాధ్యక్షులు సంతోష్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు హరికృష్ణ, సుమిత్, గణేష్, శ్రీనివాస్, నాగార్జున, ఆకాష్, మహేందర్, శివ, షేర్ సింగ్, మహిళామూర్తులు, హిందూ బంధువులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత రైతులకు న్యాయం చేయండి

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ్మ



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 18): కొత్తూరు మండలంలోని తిమ్మాపూర్ గ్రామ శివారులో దళిత రైతులు తుప్పరి రాములు, తుప్పరి బాల్‌రాజ్‌లకు చెందిన భూమిని తెలివిగా కబ్జా చేసిన వ్యవహారంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ్మ మాదిగ స్పందించారు. సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనాల ఆధారంగా ఆయన స్పందిస్తూ.. అమాయకులైన దళిత రైతులను బెదిరించి వారి భూమిని కాజేసిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు వారి భూమిని వారికి తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు.

# కార్మికుల సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తాం


## ఏఐటీయుసి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ ( అక్టోబరు 18): భవన నిర్మాణ కార్మికులు అడ్డాపై ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తామని ఏఐటీయుసి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను తెలిపారు. శుక్రవారం ఏఐటీయుసి ఆధ్వర్యంలో పట్టణంలోని లేబర్ అడ్డాలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎంతో కాలంగా సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. పట్టణంలోని లేబర్ అడ్డా వద్ద కార్మికులకు కావాల్సిన వసతులను, మౌలిక సదుపాయాలను కల్పించకపోవడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కార్మికులకు కనీసం మంచి నీటి సౌకర్యం, టాయిలెట్స్ లేకపోవడంతో గంటల తరబడి పని కోసం అడ్డాపై వేచి చూస్తున్న వారు సతమతమవుతున్నారని అన్నారు. లేబర్ అడ్డా వద్ద ఐదు రూపాయల భోజన వసతి కల్పించి, భవన నిర్మాణ కార్మికులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు గడ్డం జంగయ్య, ఫరూఖ్‌నగర్ మండల కార్యదర్శి లింగం, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సహకార బ్యాంకు ద్వారా త్వరలో నెట్ బ్యాంకింగ్ సేవలు

## ★మహబూబ్‌నగర్ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్త వెల్లడి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): జిల్లా సహకార బ్యాంకుల ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ మేనేజింగ్ కమిటీ సంసిద్ధంగా ఉందని ఉమ్మడి మహబూబ్‌నగర్ డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు, కడ్తాల్ మండలాల సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త తెలిపారు. ఖాతాదారుల సౌకర్యార్థం తొందరలోనే డిసిసిబిలో నెట్ బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తేవడం జరుగుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డిని శుక్రవారం కలిసి కడ్తాల్ మండల కేంద్రంలో జిల్లా సహకార బ్యాంకు ఏర్పాటుచేయాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బిఐ నియమ నిబంధనలను అనుసరించి డిసిసిబి బ్యాంకులలో త్వరలో నెట్ బ్యాంకింగ్ సేవలు, యూపీఐ, గూగుల్ పే, ఫోన్ పే వంటి సేవలు అమలులోకి రానున్నాయని, ఇకపై ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గతంలో డిసిసిబి బ్యాంకు లావాదేవీలకు సంబంధించి ఖాతాదారులకు నెట్ బ్యాంకింగ్ సేవలు అప్రూవల్ కోసం తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ మేనేజింగ్ కమిటీ పలుమార్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు వినతిపత్రం అందజేసినట్లు గంప వెంకటేష్‌గుప్త తెలిపారు. ప్రస్తుతం ఆర్‌బిఐ ద్వారా నెట్ బ్యాంకింగ్ సేవల కోసం శుక్రవారం ఉదయమే అప్రూవల్ లభించిందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. అదేవిధంగా రైతన్నలకు, ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ సేవలు కొనసాగించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. అన్ని బ్యాంకుల వలే డిసిసిబి ద్వారా కూడా మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు అవసరమయ్యే ఏర్పాట్లను చేయడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటివరకు వ్యవసాయ, గృహ, విద్య తదితర వాటిపై డిసిసిబి ద్వారా రుణాలను మంజూరు చేయడం జరిగిందని, మునుముందు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు పాటిస్తూ మరిన్ని మెరుగైన సేవలు అందించేలా ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనకు లోబడి రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా 20 బ్రాంచులు ఏర్పాటుకు సన్నాహాలు చేయడం జరుగుతుందని అందులోనే రంగారెడ్డి జిల్లా కడ్తాల మండలానికి డిసిసిబి బ్యాంకు మంజూరు చేయాలని కోరినట్లు గంప వెంకటేష్ తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన వారు త్వరలోనే నూతన కడ్తాల మండలంలో డిసిసిబి బ్యాంకు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

# ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలి




చేవెళ్ళ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18) : రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ చేవెళ్ల నగర కార్యదర్శి కుర్వ మహిపాల్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ.... పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ విడుదల చేయక దాదాపు రూ.7,500కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న పెండింగ్‌లో ఉన్నటువంటి బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. డిగ్రీ, పీజీ పూర్తయినటువంటి విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా యాజమాన్యాలు ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వానికి విద్యారంగంపైన చిత్తశుద్ధి ఉంటే విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్‌లోనే అవగతం అవుతుందన్నారు. ఇప్పటికైన పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రమంతా విద్యార్థులందరితో కలిసి పెద్ద ఎత్తున్న ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు కిషోర్, విజయ్, ప్రశాంత్, శివకుమార్, అఖిల, ప్రవలిక, సంధ్యా, పావని, భాను తదితరులు ఉన్నారు.

# బాలికల చదువుతో ఆర్థిక స్థితి బలపడుతుంది

## ★బాలికోన్నత పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ముఖ పంజాహ్ బహదూర్




జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):పేద బాలికల చదువుతో వారి ఆర్థిక స్థితి బలపడుతుందనిచైర్మన్ ముఖ పంజహ్ బహదూర్ అన్నారు.ప్రిన్ సెస్ ఎసిన్ బాలికోన్నత పాఠశాల జల్ పల్లి నూతన భవనాన్ని పెట్రన్ రాజకుమారి ఎసిన్ ముద్ద పంజహ్, చైర్మన్ ముఖ పంజహ్ బహదూర్ , డైరెక్టర్ సుల్తానా నజరూల్ చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. హైదరాబాద్ పాతనగరం లో పురానిహవేలి, షాలిబండ లో ఉన్న ప్రిన్ సెస్ ఎసిన్ బాలికోన్నత పాఠశాల 1974 సంవత్సరం నుండి విద్యా సౌకర్యాలు లేని విద్యార్థులకు విద్యను అందించామన్నారు. 2001 నుండి నేటివరకు ప్రతి సంవత్సరం 10 వ తరగతి ఐ.సి.ఎస్.ఇ బోర్డు పరీక్ష లలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. నాలుగు దశాబ్దాలుగా డైరెక్టర్ సుల్తానా నజరూల్ హసన్ ఈ పాఠశాల స్థాపనకి, అభివృద్ధికి చాలా కీలక పాత్ర పోషించి విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. బాలికలు విద్యను అభ్యసించడం ప్రాముఖ్యతను, సంఘానికి ఏ విధంగా మేలు కలుగుతుందో, ఆర్థిక స్థితి ఎలా బలపడుతుందో వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వరూప రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిజిటల్ సర్వేకు సహకరించాలి





## ★ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే భవిష్యత్తులో వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, మున్సిపల్ సిబ్బందికి మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వేపై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ.. డిజిటల్ సర్వేకు కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు ప్రతి ఒక్కరు సహకరించాలని, మీ సహకారమే భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తును ఇస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 కింద వికారాబాద్ మున్సిపాలిటీలో మొట్టమొదటిసారి డ్రోన్ కెమెరాల సహాయంతో డిజిటల్ సర్వే చేసి మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందన్నారు.

ఈ మాస్టర్ ప్లాన్ తో వికారాబాద్ మున్సిపల్ లో ఎక్కడ ఏమేమి ఉన్నాయో మొత్తం డిజిటలైజ్ చేయడమే కాకుండా, భవిష్యత్తు తరాలకు ఎలాంటి సమస్యలు లేని మాస్టర్ ప్లాన్ అందించడం జరుగుతుందని అన్నారు. వార్డులలో సర్వే చేయడానికి వచ్చిన డిటిసిపి అధికారులకు మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, ఇన్చార్జి కమిషనర్ రాకేష్ రెడ్డి, డిటిసిపి అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పి పోయిన బాలుడిని చేర దీసిన స్వచ్ఛంద సంస్థ

## ★ మాజీ సర్పంచ్ సమక్షములో తండ్రికి అప్పగింత



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): మూడేళ్ల క్రితం తప్పిపోయిన బాలున్ని తల్లి తండ్రి ల చెంతకు చేరదీసిన ఎస్ కె సి వి చిల్డ్రన్స్ ట్రస్ట్ వారిని దోమ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి అభినందించారు. వివరాల్లోకి వెళితే.. దోమ గ్రామానికి చెందిన బోక్క బాబు యాదమ్మ తనయుడు బొక్క భరత్ కుమార్ పదేళ్ల వయసులో తప్పిపోయాడు. తల్లి దండ్రులకు మనస్పర్ధలు ఉండడంతో పదేళ్ల వయసులో తల్లి వెంబడి ఉన్న పవన్ బతుకు దెరువు నిమిత్తం పట్టణానికి వలస వెళ్లడంతో అక్కడే పవన్ తప్పిపోయాడు నిరక్ష రాస్యులు కావడం తో ఎలాంటి పిర్యాదు కూడా చేయలేదు. బాలుడు పదేళ్ల కింద విజయవాడ రైల్వే స్టేషన్‌లో ఒంటరిగా కనబడంతో విజయవాడకు చెందిన ఎస్ కె సి వి సంస్థ కు చెందిన సభ్యులు బాలున్ని చేరదీసి వారి క్యాంపులో పెట్టారు. పదేళ్ల తరువాత పిల్లలకు సంస్థ వారు కౌన్సిలింగ్ ఇచ్చే క్రమంలో పిల్లలు తమ స్వంత గ్రామం తల్లిదండ్రుల పేర్లు చెప్పడంతో వారిని వారి స్వంత స్థానాలకు చేర్చి స్థానిక ప్రజా ప్రతినిధులు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో పిల్లలను అప్పాజెప్పుతారు. అదే క్రమంలో శుక్రవారం బాలుడు పవన్ తో వచ్చి స్థానిక సర్పంచ్ రాజిరెడ్డి మరియు పోలీస్ వారి సమక్షంలో భరత్ ను వారి తండ్రి బొక్క బాబు కు అప్పాజెప్పారు. అనంతరం బాలుని ఏదైనా రెసిడెన్సియల్ స్కూల్ లో చేర్పించండి అని మాజీ సర్పంచ్ రాజిరెడ్డి సంస్థ వారిని కోరగా అందుకు వారు స్పందించి సంబంధిత అధికారుల ద్వారా రెసిడెన్సియల్ పాఠశాలలో చేర్పించేందుకు తండ్రి అనుమతి తో మళ్ళీ పాఠశాల లో చేర్పిస్తామని చెప్పారు. ఇందుకు సంస్థ కృషిని రాజిరెడ్డి కొనియాడారు.

# జిల్లా ఆసుపత్రిలో ప్రపంచ ప్యాలియేటివ్ కేర్,హాస్పిస్ దినోత్సవ వేడుకలు





## ★ యువత తమ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

## ★ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. టి. రఘునాథ స్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (అక్టోబర్ 18):ప్రపంచ ప్యాలియేటివ్ కేర్, హాస్పిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్: టి. రఘునాథ స్వామి మల్కాజిగిరి లోని జిల్లా ఆసుపత్రిలోని ప్యాలియేటివ్ కేర్ విభాగాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లను పంపిణీ చేశారు.అనంతరం డాక్టర్: టి. రఘునాథ స్వామి మాట్లాడుతూ ?. దీర్ఘకాలిక రోగాలు, అవగాహన కల్పన, తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న రోగుల జీవిత నాణ్యతను మెరుగుపరిచే ప్యాలియేటివ్ కేర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, శ్వాస సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులు, హెచ్ఐవి, ఎయిడ్స్ మూత్రపిండాల వైఫల్యం, కాలేయ సంబంధ వ్యాధులు, మల్టిపుల్ స్క్లెరోసిస్, పార్కిన్సన్ వ్యాధి, నరాల రుగ్మతలు, జన్యు లోపాలు, ఔషధ నిరోధక క్షయ వ్యాధులపై అవగాహన అవసరమని తెలిపారు. ఈ వ్యాధులను నివారించడానికి ముందస్తు చర్యలు తీసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. రఘునాథ స్వామి, దీర్ఘకాలిజిల్లా స్థాయి అసంక్రమణీయ రోగాల కార్యక్రమాధికారి డా. మల్లీశ్వరి,అదనపు కార్యక్రమాధికారి డా. కౌశిక్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలి

### ★ ఎంఈఓ వెంకట్



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): దోమ మడలపరిధిలోని మెట్టుగడ్డ తండా ప్రాథమిక పాఠశాలను దోమ మండల ఎంఈవో వెంకట్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల తరగతి గదులను పరిసరాలను పలు రిజిస్ట్రార్లు పరిశీలించారు. అనంతరం విద్యార్థులను తెలుగు ఇంగ్లీషు గణితం కి సంబంధించిన పలు సామర్థ్యాలను విద్యార్థులతో చేయించి పరిశీలించారు. అనంతరం ఎఫ్ ఎల్ ఎన్ వర్క్ షీట్స్ ను పరిశీలించి విద్యార్థులతో చదివించారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులు తయారు చేసిన పలు సబ్జెక్టు లకు సంబంధించిన భోధనోపకరణలు, టీ ఎల్ ఏం, ప్లాష్ కార్డులు తరగతి గదుల్లో మంచి పెయింటింగ్స్ చిత్రాలను పరిశీలించి పాఠశాలను అభివృద్ధి చేసినందుకు ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మరింత చురుకుగా చదివేలా విద్యార్థులను ఉపాధ్యాయులు అన్నివిధాలా ప్రోత్సహించి తీర్చిదిద్దాలని ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ కు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈనెల 21 నుంచి సమ్మెటివ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూలక్ష్మమ్మా పూజలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): దోమ మండలం కిష్టాపూర్ గ్రామంలో మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి నిర్వహించిన బూలక్ష్మమ్మ పూజ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని అమ్మ వారి ఆశీశిష్యులు పొందారు అమ్మ వారి కోసం నిర్వహించిన ఊరేగింపులో స్థానికులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వికారాబాద్ జిల్లా మాజీ జడ్పీటీసీ లు మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె రాజిరెడ్డి, స్థానిక నాయకులు పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కీసరగుట్టలో ప్రత్యక్షమైన మహిళా అఘోరీ



కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18): మేడ్చల్ మల్కాజిరి జిల్లా, దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయం లో శుక్రవారం నాడు మహిళా అఘోరి ప్రత్యక్షమయ్యారు. శ్రీ భవాని శివ దుర్గా సమేత రామలింగేశ్వర స్వామికి స్వయంగా తన చేతులతో భస్మాభిషేకం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆ మహిళా అఘోరి కొండపైన వెలిసిన శివలింగాలను స్పృశిస్తూ... ఆనంద పరవశంలో ఒంటి కాలిపై నిలబడి ఆ దేవ దేవుని ధ్యానించారు.

# ఆర్టీసీ బస్సుని ఢీ కొని ద్విచక్ర వాహనదారుడు మృతి



యాచారం, మేజర్ న్యూస్, (అక్టోబర్ 18): మేడిపల్లి గ్రామం నుండి పిల్లిపల్లి గ్రామం వెల్లే రహదారి లో ఆర్ టీ సి బస్సు ఢీ కొన్న ద్వి చక్ర వాహన దారుడు తుపాకుల మల్లయ్య (33) అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం రోజు జరిగింది. సంఘటన స్థలం చేరుకున్న పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, పిల్లి పల్లి సమీపంలో ఉన్న ఓ వెంచర్ లో సెక్యూరిటీ గార్డు గా పనిచేస్తున్న తుపాకుల మల్లయ్య (33), పని ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా, పిల్లి పల్లి గ్రామం దాటాక మూల మలుపు దగ్గర ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొని అక్కడికక్కడే మృతి చిందినట్లు తెలిపారు. మల్లేష్ స్వస్థలం ఖానాపూర్,గుండ్లపల్లి మండలం, నల్గొండ జిల్లా వాసిగా పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

%ఫ్తవ వఅఐ% ఫోటో : ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం, మృతుడు మల్లేష్ (40) తో సంఘటన స్థలం.

# యువతిపై అత్యాచార నిందితుడికి 20 ఎళ్ల జైలు శిక్ష

శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18) : యువతిపై అత్యాచారం చేసిన నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు 6000 ల జరిమానా విధించింది ఎల్బీనగర్ సెషన్స్ కోర్టు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఓ బస్తీకి చెందిన మొహమ్మద్ ఫరీద్ స్థానికంగా ఉండే యువతని ప్రేమిస్తున్నాను అంటూ వెంటపడి. యువతిని లోపరచుకొని వాడుకుని అనంతరం ముఖం చాటేయడంతో 2017 లో సదరు యువతి ఆర్జీఐ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో... నిందితుడిపై కోర్టులో పకడ్బందీగా చార్జ్ షీట్ చేయడంతో, నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష తోపాటు ఆరువేల జరిమానా విధించిన న్యాయమూర్తి బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఘన్సిమియాకూడాలో బారుగేట్లు ఏర్పాటు చేసిన డాక్టర్ రాంరాజ్





శంషాబాద్, మేజర్ శంషాబాద్ (అక్టోబర్ 18) : శంషాబాద్ మండల పరిధిలోని ఘన్సిమియా గూడా గ్రామం లో ఇటీవల గ్రామంలో నిర్మించిన నూతన రోడ్డు వలన ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా పెరగడం జరుగుతున్న నేపథ్యంలో శంకరపురం చర్ల గూడా, ఐఎమ్టి కాలేజీ ఓఆర్ఆర్ కు వెళ్లే భారీ వాహనాలు కార్లుల వలన గ్రామంలో ఉన్న ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఆనంద్ లిమ్స్ హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ రామ్ రాజ్ ని కలిసి బారుగేట్లు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా లిమ్స్ హాస్పటల్ తరపున ఘన్సిమియా గూడా గ్రామానికి సొంత నిధులతో నాలుగు బార్ గేట్లు ఇప్పించారు, బారిగేట్లు ఏర్పాటు చేసినందుకు లీమ్స్ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామ్ రాజ్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ తోక మల్లేష్ గౌడ్, లీడర్ జంగయ్య, రవీందర్ గౌడ్, జిల్లా ఆనంద్, బాబు,రాజు,గుగిళ్ల శ్రీనివాస్, శ్రీకాంత్, హసీన్, ఇమ్రాన్, ప్రభు, రజాక్, పాముల సిద్దయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌నగర్ కూరగాయల మార్కెట్‌కి వచ్చే ప్రతి రైతుకు అండగా ఉంటాము





◆ గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ గడ్డిరెడ్డి.

అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (అక్టోబర్-18) : రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చేలా చూస్తామని, వారికి సౌకర్యాలు కల్పిస్తామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ ను పాలకవర్గం మార్కెట్ మొత్తం తిరిగి రైతులు, వర్తకులు, హెూల్ సేల్ వ్యాపారులు, వినియోగదారులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు, వ్యాపారులు, హమలిలు, మార్కెట్ ఉద్యోగులు కలిసి పాలకవర్గాన్ని సన్మానించారు.అదే విధంగా మార్కెట్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షులు చిలుక నరసింహా రెడ్డి యూనియన్ బిల్డింగ్ లో సమావేశం ఏర్పాటు చేసి పాలకవర్గాన్ని ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా నూతన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు మాకు ముఖ్య ఉద్దేశమని, గిట్టుబాటు ధర ఇచ్చేలా చూస్తామని, వారికి సౌకర్యాలు కల్పిస్తామని, వినియోగదారులకు ధరలు అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు. మార్కెట్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుకోవాలని, దళారీ వ్యవస్థను అరికట్టేలా చూడాలని అన్నారు. వచ్చిన రైతులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ సమస్యల పరిష్కారానికి రైతులు, వర్తకులు, వినియోగదారులు, అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ సి హెచ్ భాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, నరసింహ, గణేష్ నాయక్ ,నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, అంజయ్య, వెంకట్ గుప్తా, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, ఎన్టీఆర్ నగర్ మార్కెట్ కార్యదర్శి ఎండీ వహీద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్‌మెంట్స్‌ను వెంటనే విడుదల చేయాలని ఏబీవిపీ ధర్నా

◆ రాష్ట్ర ఏబీవీపీ కార్యవర్గ సభ్యుడు కార్తీక్



మేడిపల్లి మేజర్ న్యూస్ అక్టోబర్ 18పెండిట్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్ షిప్లను వెంటనే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉప్పల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పీర్జాదిగూడ కెనరా నగర్ బస్ స్టాప్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం దిస్టిబొమ్మను దగ్గం చేశారు.అనంతరం రాష్ట్ర ఏబీవీపీ కార్యవర్గ సభ్యుడు కార్తీక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సుమారు రూ.7.500 కోట్ల స్కాలర్ షిఫ్ ఫీజు రియంబర్స్ విడుదల చేయకుండా పేద, బలహీల వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేయాలన్న దురుద్దేశంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు వెలుతుందన్నారు. ఇప్పటికైనా ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18) : రాజేంద్రనగర్ నియోజకవర్గ రోడ్ల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తన నివాసంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిశారు. శంషాబాద్ నుండి షాబాద్ వరకు గల రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు చాలా తలెత్తుతున్నాయని, రెండు నియోజకవర్గాలను కలుపు ఈ రోడ్డులో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని. ఈ డబుల్ లైన్ రోడ్డు ను ఫోర్ లైనుగా మార్చుటకు 50 కోట్ల రూపాయల నిధులు కేటాయించవలసిందిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కోరారు. గండిపేట్ నుండి శంకర్పల్లి రోడ్డు నాలుగు వరుసలది ఆరు వరుసలుగా చేయుటకు 20 కోట్ల రూపాయల నిధులు కేటాయించవలసినదిగా కోరినట్లు తెలిపారు. అలాగే శంషాబాద్ బస్టాప్ నుండి రాల్లగూడ, ఒయాసిస్ స్కూల్ వరకు జరుగుచున్న రోడ్డు పనులు ఆర్ అండ్ బి మరియు హెచ్ఆర్డీసీఎల్ రెండు సంస్థలకు మంజూరైనందువలన ఆ పనులను హెచ్ఆర్డీసీఎల్ సంస్థ ద్వారా చేపట్టుటకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరినట్లు తెలిపారు. తన ప్రతిపాదనలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.